### సభను సక్సెస్ చేయండి: ఎమ్మెల్యే కందాళ

ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను పార్టీ నా యకులు, ప్రజలు విజయవంతం చేయాలని ప్ర తి గ్రామం నుంచి కార్యకర్తలు కదిలి రావాలన్నా రు. సీఎం కేసీఆర్ విజన్‌తో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. మున్ముందు మరిన్ని పథకాలు అందాలంటే ప్రజలు బీఆర్‌ఎస్‌ను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### పదికి పదికి స్థానాలు గెలుచుకుంటాం .. : ఎమ్మెల్సీ తాతా మధు

బీఆర్‌ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభతో ఉమ్మడి జిల్లాలో ఎన్నికల శంఖారావం మోగుతుందన్నారు. సభతో పాలేరు నుంచే శుభారంభం అవుతుందన్నారు. పార్టీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరిస్తామన్నారు. ఉభయ జిల్లాల పరిధిలోని పదికి పది అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు.

# సీఎం కేసీఆర్ కృషితోనే

# కరువు సీమ సస్యశ్యామలం

- ‘పాలేరు’లో కందాళ విజయం ఖాయం
- సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణ సందర్శనలో ఎంపీ నామా

కూసుమంచి, అక్టోబర్ 26: ఒకప్పుడు పాలేరు నియోజకవర్గం కరువు ప్రాంతంగా ఉండేదని, సీఎం కేసీఆర్ తనదైన విజన్‌తో ప్రాజెక్ట్‌లు నిర్మించి, సాగుజలాలు వచ్చేలా చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి జీళ్లచెర్వు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభా స్థలిని పరిశీలించి అనంతరం విలేకర్లతో మాట్లాడారు. శుక్రవారం జరుగనున్న సీఎం సభకు భారీగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో కరువును పారద్రోలిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పాలేరులో పార్టీ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి విజయం ఖాయమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని పథకాలు ఒక్క తెలంగాణలోనే అమలవుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పర్యటనలో ఎంపీపీ బానోతు శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఖమ్మం రూరల్ జడ్పీటీసీ వరప్రసాద్, బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులు బెల్లం వేణు, వేముల వీరయ్య, ఉన్నం బ్రహ్మయ్య, బాషబోయిన వీరన్న ఉన్నారు.





విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ నామా, ఎమ్మెల్యే కందాళ, ఎమ్మెల్సీ తాతా మధు

# నేడు పాలేరుకు గులాబీ అధిపతి

ఖమ్మం, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 1 గంటలకు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని జీళ్లచెర్వుకు విచ్చేసి ప్రజాఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. బీఆర్‌ఎస్ పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, ఎంపీ నామా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సభాస్థలిలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. బీఆర్‌ఎస్ శ్రేణులు కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల నుంచి భారీగా జన సమీకరణ చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నాయకులు మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ప్రజలు దూరం నుంచి కూడా సభను వీక్షించేందుకు ప్రత్యేక స్క్రీన్లు ఏర్పాటు చేశారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సభా వేదిక నుంచి ఉమ్మడి జిల్లా నుంచి పోటీ చేస్తున్న పది మంది బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడనున్నారు. సభాస్థలిలో ఏర్పాట్లను గురువారం ఎంపీ నామా నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు పరిశీలించారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ సభ ప్రాంగణాన్ని పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు సూచనలిచ్చారు.



జీళ్లచెరువులో ముస్తాబైన సభా ప్రాంగణం



జీళ్లచెరువు వద్ద గులాబీ మయమైన సూర్యాపేట-ఖమ్మం రహదారి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ నామా, ఎమ్మెల్సీ తాతామధు, ఎమ్మెల్యే కందాళ

## ఆరేళ్ల తర్వాత

# సీఎం కేసీఆర్ రాక

### జీళ్లచెరువు ప్రజా ఆశీర్వాదసభకు ఏర్పాట్లు పూర్తి

కూసుమంచి, అక్టోబర్ 26 : బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సుమారు ఆరేళ్ల తర్వాత పాలేరు నియోజకవర్గానికి విచ్చేస్తున్నారు. 27 జనవరి 2017న భక్తరామదాస్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయన శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పార్టీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ జీళ్లచెర్వులో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. సభాస్థలం సుమారు 30 ఎకరాల్లో విస్తరించి ఉంటుంది. ఎంపీ నామా నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చకచకా ఏర్పాట్లు పూర్తయ్యాయి. సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాలేరు నియోజకవర్గం నుంచే మొదలు కావడం విశేషం. బీఆర్‌ఎస్ శ్రేణులు సభను విజయవంతం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేశాయి. కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లోని ప్రతి గ్రామం నుంచి భారీగా ప్రజలు సభకు తరలిరానున్నారు.



భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న పోలీసు అధికారులు



సభా వేదికను పరిశీలిస్తున్న ఎంపీ నామా, ఎమ్మెల్యే కందాళ

### పార్కింగ్ స్థలాలు ఇలా..

కూసుమంచి వైపు నుంచి వచ్చే వారు సభాస్థలం ఎదురుగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ఎల్వీ వెంచర్, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల నుంచి వచ్చే వాహనాలు తల్లంపాడుకు వెళ్లే దారి పక్కన ఖాళీ స్థలంలో వాహనాలు పార్కింగ్ చేయాల్సి ఉంటుంది. సభా స్థలానికి 300 మీటర్ల దూరంలోనే హెలీప్యాడ్ ఏర్పాటైంది. అక్కడి నుంచి సీఎం కేసీఆర్ హెలికాప్టర్ దిగి సరాసరి సభా స్థలానికి వచ్చే విధంగా అధికారులు రోడ్డు వేయించారు.

### భారీ బందోబస్తు..

బహిరంగ సభకు భారీగా జనం విచ్చేసే అవకాశం ఉన్నందున పోలీస్‌శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. సీపీ విష్ణు ఎస్ వారియర్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. బందోబస్తులో సుమారు 400 మంది పోలీసులు విధుల్లో పాల్గొంటారు. ఏసీపీలు బస్వారెడ్డి, గణేశ్, సారంగపాణి, సీఐలు జితేందర్‌రెడ్డి, రాజిరెడ్డి బందోబస్తును పర్యవేక్షిస్తారు.